నష్ట నివారణ చర్యలు చేపట్టండి

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, జులై 20: భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఆయన శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి వనరులను పర్యవేక్షించాలని, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. వరద నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలను నిలిపివేయాలని; బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించి, అందులోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. విద్యుత్ ప్ర మాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులంతా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

మార్కెటింగ్ శాఖలో బదిలీలు

ఖమ్మం వ్యవసాయం, జూలై 20: జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయ పరిధిలో కొందరు అధికారులు, ఉద్యోగులు బదిలీ అయ్యారు. జిల్లా మార్కెటింగ్ శాఖ ఇన్‌చార్జ్ ఆఫీసర్ నల్గొండకు, అక్కడి డీఎంవో ఎండీ అలీం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. ఖమ్మం ఏఎంసీ గ్రేడ్-2 అధికారి బజార్.. ఏన్కూర్‌కు బదిలీ అయ్యారు. ఖమ్మం ఏఎంసీ గ్రేడ్-2 అధికారిగా హుస్నాబాద్ ఏఎంసీ గ్రేడ్-2 అధికారి సృజన్ రానున్నారు ఏన్కూర్ ఏఎంసీ గ్రేడ్-2 అధికారి నామా శ్రీనివాసరావు.. చర్ల ఏఎంసీకి బదిలీ అయ్యారు. చర్ల ఏఎంసీ గ్రేడ్-2 అధికారి.. హుజూర్‌నగర్ ఏఎంసీకి బదిలీ అయ్యారు. ఖమ్మం జిల్లాలో తొమ్మిదిమంది, కొత్తగూడెం జిల్లాలో ఐదుగురు ఉద్యోగులు కూడా బదిలీ అయ్యారు.

సెడార్ వ్యాలీలో వేడుక

వేడుకలో కరస్పాండెంట్ రవిమారుత్, డైరెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 20: నగరంలోని సెడార్ వ్యాలీ స్కూల్‌లో శనివారం నేషనల్ ఫ్రాన్స్ డే వేడుక జరిగింది. కరస్పాండెంట్ రవిమారుత్, డైరెక్టర్లు పార్వతీరెడ్డి, సాధన పాండే, జగదీష్ పాల్గొన్నారు.

'రెజోనెన్స్'లో మెహందీ సంబురాలు

నగరంలోని రెజోనెన్స్ శ్రీనివాసనగర్ పాఠశాలలో శనివారం మెహంది సంబురాలు జరిగాయి. డైరెక్టర్లు నీలిమ, రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కృష్ణప్రసాద్'లో వన మహోత్సవం..

నగరంలోని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్‌లో శనివారం వన మహోత్సవం జరిగింది. పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. స్కూల్ చైర్‌పర్సన్ నిష్ఠాశర్మ, ఏఆర్ ఏసీపీ సుశీల్‌సింగ్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

రేపు 'విద్యుత్ ప్రజావాణి'

రఘునాథపాలెం, జూలై 20: విద్యుత్ సంబంధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఎ.సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలోని సర్కిల్, డివిజన్, ఈఆర్‌వో, సబ్ డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి సాయంత్రం 3.00 నుంచి 5.00 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వివరించారు.

వరద ప్రాంతాల్లో రాకపోకలను నిలిపివేయండి

బోనకల్లు: చిన్నబీరవల్లి వద్ద ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్, మధిరలో.., సత్తుపల్లి: మాట్లాడుతున్న తహసీల్దార్

బోనకల్లు, జూలై 20: వరద ప్రవాహాక ప్రాంతాల్లో ప్రజల రాకపోకలు నిలిపివేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బీ మధుసూదన్‌నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని చిన్నబీరవల్లి, రాపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్ద వాగు వరద ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పరిశీలించడంతో పాటు, గ్రామాల్లోని ప్రజలు వర్షం కారణంగా నష్టపోయిన వారిని గుర్తించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో లకావత్ రాజునాయక్, ఎంపీవో కోటేశ్వరశాస్త్రి, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సండ్ర

సత్తుపల్లిటౌన్, జూలై 20: రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ఉమ్మడి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంటకవీరయ్య సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని, రైతులు, వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించి భోజన సదుపాయం కల్పించాలన్నారు.

సత్తుపల్లి..

సత్తుపల్లి, జూలై 20: భారీవర్షాల నేపథ్యంలో ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని తహసీల్దార్ యోగేశ్వరరావు అధికారులకు సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉం డాలని అధికారులకు సూచించారు. చెరువుల వద్ద నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పొంగుతున్న వాగులు, వంకలు, నిండి ఉన్న చెరువుల వద్ద ప్రమాదాలు జరగకుండా చూడాలన్నా రు. కల్వర్టుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, లోలెవల్ చప్టాల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎండీవో నాగేశ్వరరా వు, మున్సిపల్ కౌన్సిలర్ రవిబాబు, ఎంపీవో బా బు, ఆర్ఐ నరేశ్, ట్రాన్స్‌కో ఏఈలు శరత్, సుజాత, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మధిర..

మధిర, జూలై 20: రెండురోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని లోతట్టు ప్రాం తాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర పట్టణ ఎస్సై సూచించారు. మధిర సీఐ మధు, బోనకల్లు, మధిర పట్టణ, మధిర రూరల్, ఎర్రుపాలెం ఎస్సైలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఖమ్మం ఆర్డీవో గణేశ్, బోనకల్లు, చింతకాని, మధిర, ఎర్రుపా లెం తహసీల్దార్లకు, ఎంపీడీవోలకు, విద్య, విద్యు త్, ఇరిగేషన్ శాఖ అధికారులకు వరద ముంపు ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో వారు అప్రమత్తమై వరద ప్రాంతాలను శనివారం పరిశీలించారు.

ఎర్రుపాలెం..

ఎర్రుపాలెం, జూలై 20: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పీ వెంకటేశ్ సూచించా రు. సెల్సీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే 100కు డయాల్ చేయాలని తెలిపారు. పోలీసు సిబ్బంది చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రమాద హెచ్చరికను జారీచేసిన మున్సిపల్ కమిషనర్

మధిర, జూలై 20: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా మధిర శివాలయంవద్ద వైరానది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందుగానే మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా శనివారం తమ సిబ్బంది రేవతి, శ్రీనుతో కలిసి బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆ మార్గం గుండా మడుపల్లికి ప్రయాణించే వారు, చేపల వేటకు వెళ్లొద్దని ప్రజలకు కమిషనర్ తెలిపారు.

రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

తిరుమలాయపాలెం, జూలై 20: ఎన్నికల తర్వాతా ఓకే మారు రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొద్ది మందికే రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సేవాలాల్ సేనా నాయకుడు గుగులోత్ నేహ్రూ నాయక్ ఆరోపించారు. శనివారం తిరుమలాయపాలెంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 39 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తుంటే కేవలం 11 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేసి సంబురాలు చేస్తుందని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో ఆరు గ్యారంటీల అమలును తుంగలో తొక్కారని తెలిపారు.

సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

గాలిలోకి కాల్పులు జరుపుతున్న ఆర్మీ అధికారులు

కారేపల్లి, జూలై 20: మండలంలోని భాగ్యనగర్‌తండాకు చెందిన ఆర్మీ జవాన్ తేజావత్ బాలాజీ అంత్యక్రియలు శనివారం సైనిక లాంఛనాలతో జరిగాయి. ఆర్మీలో జవాన్‌గా అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇండో టిబెట్ బోర్డర్ 9వ బెటాలియన్ జనరల్ డ్యూటీ విధులు నిర్వహిస్తున్న బాలాజీ (39) ఈ నెల 10న సెలవుపై స్వగ్రామానికి రాగా అనారోగ్యంతో ప్లేట్‌లేట్స్ తగ్గాయి. దీంతో హైదరాబాద్ తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతిచెందాడు. పారామిలటరీ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో బాలాజీ అంతిమ యాత్ర ర్యాలీలో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు హాజరయ్యారు. అంత్యక్రియల సమయంలో ఆర్మీ అధికారులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి గౌరవవందనం సమర్పించారు. గాయకుడు నాగేంద్రబాబు పాడిన పాట అక్కడి వారిని కంటనీరు పెట్టించింది.

సీతారామ రీడిజైన్‌తో కోట్ల రూపాయల అవినీతి

కారేపల్లి, జూలై 20 : సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో రీడిజైన్‌తో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ విమర్శించారు. శనివారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో తహసీల్దార్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు క ల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే మూడేళ్లలో కారేపల్లికి సీతారామా నీటిని రప్పిస్తామని హామీ ఇచ్చారు. భూమి ఉండి పట్టాపాస్‌బుక్ లేని రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ సొసైటీ చైర్మ న్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలకవర్గం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ముందుగా అనారోగ్యంతో మృతిచెందిన ఆర్మీజవాన్ తేజావత్ బాలాజీ మృతదేహాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఎం పీపీ మాలోతు శకుంతల, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

వేంసూరు, జూలై 20 : మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. 79.2 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అడసర్లపాడు- రామన్నపాలెం గ్రామాల మధ్య ఊటవాగు పొంగి ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కట్టలేరు నీటి ఉధృతిని అడసర్లపాడు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, తహసీల్దార్ ఎ ంఎ రాజు, నాయకులు పరిశీలించారు. అమ్మపా లెం పెద్దచెరువు నిండడంతో ఎమ్మెల్యే రాగమయి సూచనతో డీఈ, ఏఈ సహకారంతో పుచ్చకాయల కాంతారెడ్డి ఆయకట్టు రైతులను కలిసి కాలువ వెంబడి నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న పొదలను జేసీబీ సాయంతో తొలగించారు. కార్యక్రమంలో రైతులు మద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చల్లా రామిరెడ్డి, పరిటాల చెన్నకేశవులు, పెద్దగౌండ్ల ధర్మారావు, అంకుశం సత్యనారాయణ, బుడగనబోయిన చెన్నారావు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: బచ్చోడు ఏనుగుల చెరువులో చేరిన నీరు

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, జూలై 20: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావతంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చేరువుల్లోకి నీరు చేరింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు చిరుజల్లులు కురిసాయి. మండలంలోని పలు చెరువుల్లో 20 శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, ఎస్సై గిరిధర్‌రెడ్డి, అధికారులు బచ్చోడు, బీరోలు, హస్నాబాద్‌ల్లో పర్యటించారు.

మధిరలో..

మధిర, జూలై 20: రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మధిర శివాలయం వద్ద వైరా నది పొంగి ప్రవహిస్తుంది. వైరాకు పైప్రాంతాల్లో వర్షం కురుస్తుండటంతో వైరానదిలోకి భారీగా వర్షపు నీరు చేరుకుంటుంది. దీంతో వైరానదికి వరదనీరు పెరిగే అవకాశం ఉంది.

పెనుబల్లి మండలంలో 62.2 వర్షపాతం

పెనుబల్లి, జూలై 20: మూ డు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుంటలు, చెరువుల్లోకి భారీగా వరదనీరు చేరుకుంది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 62.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడం, బయటకు తరలించడం, పంట పొలాల్లో వరదను దిగువ ప్రాంతాలకు తరలించడంతో రైతులు బిజీగా ఉన్నారు.

పాట.. పేదల పక్షపాతిగా ఉండాలి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కళాకారులు

ఖమ్మం, జూలై 20: పాటలు.. పేదల పక్షపాతంతో ఉండాలని, వారికి బాసటగా నిలవాలని సినీ గేయ రచయిత, గాయకుడు యశ్‌పాల్ ఆకాంక్షించారు. నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం 'పాగి పాటకు పాతికేళ్లు' కార్యక్రమాన్ని గాయకుడు పాగి వెంకన్న నిర్వహించారు. ముఖ్య అతిథి యశ్‌పాల్ మాట్లాడుతూ.. పాగి వెంకన్న తన పాటలతో పేదల పక్షపాతిగా నిలిచారని అభినందించారు. వెంకన్నను సన్మానించారు. కవులు-కళాకారులు గద్దె రామనర్సయ్య, రాజమౌళి, బల్లెప్లి మోహన్, కొమెరి వెంకన్న, మేడగాని శేషగిరి, పమ్మి రవి, కాల్వకట్ల జాన్, జోలపాట అశ్విని ఎ.నిర్మల, బండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి బదిలీ

ఖమ్మం రూరల్, జూలై 20: మండలంలోని ఎం వెంకటయపాలెం పీహెచ్‌సీ వైద్యురాలు బీ శ్రీదేవి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలోని టీబీ వార్డుకు బదిలీ అయ్యారు. ఆమెను ఎంవీ పాలెం ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీడ్కోలు పలికారు.

వంద పడకల ఆస్పత్రిని కొనసాగించాలి

ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్షం నాయకులు, కార్యకర్తలు

తిరుమలాయపాలెం, జూలై, 20 : మండల కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రి స్థాయిని తగ్గించాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆస్పత్రి ప్రధాన గేటు ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం తిరుమలాయపా లెం పీహెచ్‌సీని 100పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసిందని, నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాన్ని పూర్తి చేసిందని తెలిపారు. వైద్యులను నియమించి మెరుగైన వైద్య సేవలు అందిస్తుంటే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆస్పత్రికి స్థాయిని తగ్గించి కూసుమంచికి వంద పడకలను బదిలీ చేయాలని చూస్తోందని ఆరోపించారు. జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని తిరుమలాయపా లెం 100 పడకల ఆస్పత్రిని కొనసాగిస్తూ ప్రత్యే క వైద్యులు, సిబ్బందిని నియమించి మరింత అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కా ర్యక్రమంలో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు కొలిచలం స్వామి, దుర్గాప్రసాద్, లింగంపల్లి బుచ్చిరాములు, కే.కిరణ్, రాంబాబు, వెంకన్న పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు పంపిణీ

సత్తుపల్లి, జూలై 20 : కల్లూరు మండలలోని కొర్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పీఎస్ఆర్ ట్రస్టు నిర్వాహకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతుల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ, బ్యాగులు, టేబుల్‌బుక్స్, డ్రాయింగ్‌బుక్స్‌ను హెచ్ఎం పత్తిపాటి నివేదిత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రమాదేవి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాసరావు, బైరెడ్డి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు నాగలక్ష్మీ, రవిరాజా, పీఈటీ వీరరాఘవయ్య, కొర్రగూడెం పాఠశాల హెచ్ఎం చక్రవర్తి, ఉపాధ్యాయులు కృష్ణబాబు, వీరస్వామి, విజయకుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ ముగింపు

సత్తుపల్లి, జూలై 20: కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో జూన్ 19 నుంచి శనివారం వరకు బ్యాచ్‌ల వారీగా నిర్వహించిన పూర్వ ప్రాథమిక శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ ప్రాజెక్టు పరిధిలో 275 మంది అంగన్‌వాడీ టీచర్లకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలు, విద్య, తదితర కార్యక్రమాలపై శిక్షకులు సుజాత, భవానీ, సంధ్యారాణి 7బ్యాచ్‌లుగా విభజించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీవో మెహరున్నిస్సాబేగం మాట్లాడారు. కార్యక్రమంలో ఏసీడీపీవో మహబూబ్‌అలీ, యూడీసీ శివరామకృష్ణ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సివిల్స్ ప్రిలిమ్స్‌లో సాయి అలేఖ్యకు 938 ర్యాంకు

సీఎం చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి అందుకుంటున్న సాయి అలేఖ్య

బోనకల్లు, జూలై 20: మండలంలోని గోవిందాపురం-ఎల్ గ్రామానికి చెందిన రావూరి సాయి అలేఖ్య సివిల్స్ ప్రిలిమ్స్ ఆలిండియా లెవల్‌లో 938వ ర్యాంకు సాధించింది. సాయిఅలేఖ్య తండ్రి మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఐఏఎస్ కొట్టాలనే పట్టుదలతో కష్టపడి చదివి పలువురికి ఆదర్శంగా నిలిచింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతిని సాయిఅలేఖ్య అందుకున్నారు. ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయల బహుమతి సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సాయిఅలేఖ్యను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

రాయల చంద్రశేఖర్ కుటుంబానికి ఎంపీ వద్దిరాజు పరామర్శ

చంద్రశేఖర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

తిరుమలాయపాలెం, జూలై 20: సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జాతీయ నాయకు డు రాయల చంద్రశేఖర్ కు టుంబాన్ని శనివారం రాజ్యసభ స భ్యుడు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. పిండిప్రోలులోని రాయల వెంకట నారాయణ భవన్‌లో చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. చంద్రశేఖర్ భార్య విమలక్క, కుమారుడు పావెల్‌ను పరామర్శించారు.

మున్నూరుకాపు నేతకు వద్దిరాజు పరామర్శ

ఖమ్మం, జూలై 20: ఇటీవల అస్వస్థులైన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీని ఆయన ఇంటి వద్ద బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శనివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకుడు శీలంశెట్టి వీరభద్రం పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం: డీఈవో

విద్యార్థులకు డైలీ, బెల్టులు అందజేస్తున్న డీఈవో

ఖమ్మం రూరల్, జూలై 20: పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థుల తల్లితండ్రుల పాత్ర అత్యంత కీలకమని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. శనివారం మండల కేంద్రం జలగంనగర్ ఉన్నతపాఠశాలలో హెచ్ఎం, ఎంఈవో శ్యాంసన్ అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ పాఠశాల అయినా అభివృద్ధి సాధించిందంటే అక్కడ విద్యార్థుల తల్లితండ్రుల పాత్ర చాల ఉంటుందన్నారు. విద్యార్థులు ఇంటివద్ద చదువుకునేందుకు అవసరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు డైరీలు, బెల్టులు, టైలు, అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నయాబజార్ స్కూల్ సందర్శించిన డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 20: నగరంలోని నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం డీఈవో సోమశేఖర శర్మ సందర్శించారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో మాట్లాడారు. విద్యార్థుల స్థాయి సంతృప్తికరంగా ఉండడంతో ఉపాధ్యాయులను అభినందించారు. ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుధారాణి, విజయ్, సురేష్, రామన్, రామారావు తదితరులు పాల్గొన్నారు. వేణుగోపాల్‌నగరంలోని యూపీఎస్‌లో పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చిన మధిర పట్టణ ఎస్సై

గుంతలను పూడ్చుతున్న ఎస్సై సంధ్య

మధిర, జూలై 20: అకాలవర్షాలకు ప్రధాన రహదారులపై గుంటలు ఏర్పడి వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు మున్సిపాలిటీ వారు పట్టించుకోవడం లేదు. ఈ సంఘటనపై మధిర పట్టణ ఎస్సై సంధ్య స్పందించి తన సిబ్బందితో వెంటనే మధిర- విజయవాడ ప్రధాన రహదారిపై పడిన గుంతలను కంకరతో పూడిపించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఉద్యోగ ధర్మంతో పాటు, సమాజ సేవ చేసిన ఎస్సై సంధ్యను స్థానికులు శభాష్ అంటూ ఆమె సేవలను కొనియాడుతున్నారు.

పదోతరగతి విద్యార్థులకు పారితోషికం

ఖమ్మం, జూలై 20: నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం పదోతరగతిలో చక్కటి ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులకు నగదు పారితోషికాన్ని మేయర్ పునుకొల్లు నీరజ-రాంబ్రహ్మం దంపతులు శనివారం అందించారు. ఈ పారితోషికాన్ని సమకూర్చిన ఉషశ్రీ ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ డిస్ట్రిబ్యూటర్ నాగేశ్వరరావును మేయర్ అభినందించారు. నగరంలోని ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, పాఠశాల హెచ్ఎం గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -1 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొని **రామసహాయం మాధవిరెడ్డి**, W/o : **రామసహాయం జయంతిరెడ్డి**, **వయస్సు** : 48